# అనాదిగా ఇదే భారతీయత..!

నేటినిజం
మంగళవారం 24-3-2020

దాదాపు రెండువేల ఏళ్ల- తెలిసిన- చరిత్రలో శ్రీవారి ఆలయంలోకి భక్తుల ప్రవేశాన్ని రద్దుచేయడం ఇది రెండవసారి మాత్రమే. ఆలయాలతో అనేక సంస్థలు మూతపడి ఉండడం 'కరోనా'-కోవిడ్ 19- భూతపు విశ్వవిస్తృత 'కుఖ్యాతి' కొనసాగుతున్న నిదర్శనం. దేశ ప్రజలు 'సంయమనం' పాటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ఇచ్చిన పిలుపునకు ఇదంతా నేపథ్యం! "సాధ్యమయినంతసేపు 'ఏకాంతం'లో ఉండడం జనం పాటించదగిన సంయమనం"అన్నది నరేంద్ర మోదీ ధ్వనింపచేసిన వాస్తవం! ప్రయాణాలు, బహిరంగ కలయికలు బాగా తగ్గిపోవాలన్నది 'కరోనా'ను ప్రతిఘటించే చర్యలలో ప్రధానమైన కార్యక్రమం. ఈ 'ఏకాంతం'లో భాగంగా ప్రజలు ఆదివారంనాడు ఉదయం ఏడునుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు- పదునాలుగు గంటలపాటు- తమ ఇళ్లలోనే ఉండిపోవాలన్నది ప్రధాని చెప్పిన హితవు.

ఈ 'ప్రజల కర్ఫ్యూ' ప్రజలు పాటించవలసిన భౌతిక బౌద్ధిక సంయమనంలో భాగం! ఆదివారం బయట తిరగకుండా ఇళ్లలోనే ఉండడం భౌతిక 'సంయమనం'! బయట అమ్మే నానావిధములైన కాలుష్య కారకమైన 'కిరాయి' తిండి తినాలన్న 'వాంఛ'ను ఆ ఒక్కరోజైనా అమలుజరుపకపోవడం బౌద్ధిక సంయమనం! పదార్థాలు దొరకవేమోనన్న భయానికి లోనుకాకపోవడం కూడ బౌద్ధిక సంయమనం! ఈ అనవసరం భయంతో ఆహార పదార్థాలను, నిత్యావసరాలను అమితంగా కొని, నిలువచేయవద్దన్నది మోదీ చెప్పిన హితవు. అమితంగా కొనకపోవడం, నిలువ చేయకపోవడం బౌద్ధిక మానసిక సంయమనం. దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణకోసం అహర్నిశలు అవిరళ కృషిచేస్తున్న వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి ఆదివారం సాయంత్రం ఐదు గంటల ఐదు నిముషాలకు అందరూ కృతజ్ఞతను వ్యక్తంచేయాలన్నది ప్రధానమంత్రి చేసిన మరో విజ్ఞప్తి! ప్రతి కుటుంబంవారు ఆ సమయంలో మిద్దెలనెక్కి లేదా ఇళ్లముందు నిలబడి కరతాళ ధ్వనులతో ఈ కృతజ్ఞతను ఆవిష్కరించడం మోదీ అభిమతం...

ఇలా అనివార్యం అయినప్పుడు 'సంయమనం' - రిస్ట్రయింట్- పాటించడం బాగుంది.

ఆదివారం పగలంతా, రాత్రి తొమ్మిది గంటల వరకు ఇళ్లలోనుంచి బయటికి రాకపోవడం, ప్రయాణాలు చేయకపోవడం 'సంయమనం'. కానీ 'దప్పిక'అయినప్పుడు 'బావి'ని తవ్వినట్టుగా 'సంయమనం' పాటించడంవల్ల తత్కాల ప్రయోజనం పాక్షికంగా సిద్ధించవచ్చు! కానీ శాశ్వత ప్రాతిపదికపై 'సంయమనం' జీవనస్థితం అయినప్పుడు భౌతిక రుగ్మతలను, సామాజిక రుగ్మతలను, బౌద్ధిక మానసిక రుగ్మతలను కూడ నిరోధించవచ్చు. భారతీయులు భారతీయ పద్ధతులలో భారతీయులు జీవించిన సమయంలో మనదేశం ఆరోగ్యవంతంగా జీవించింది. కానీ ప్రస్తుతం 'చదువుల స్థాయి' పెరిగినకొద్దీ విద్యావంతులలో భారతీయత స్థాయి తగ్గిపోతోంది! పాశ్చాత్య భావ నిబద్ధత పెరుగుతోంది! నిద్ర లేవడంతో మొదలు... కడగని కాళ్లకున్న 'బూట్ల'నుంచి వెలువడుతున్న కాలుష్యాన్ని అఘ్రాణిస్తూ నిలబడి నానా కల్తీ తిండినీ మెక్కడం తరువాతి దశ! నరేంద్ర మోదీ చెప్పిన తాత్కాలిక 'సంయమనం' భారతీయులలో అత్యధికుల జీవన వ్యవస్థనుంచి శాశ్వతంగా వైదొలగిపోయి ఉంది! శౌచక్రియకు నీరు ఉపయోగించని అమెరికా వాళ్లలాగ, ఐరోపా వాళ్లలాగ మన "విద్యాధిక, సంపన్న, విబుధ దైత్య" జనాలు ఉదయాన్ని ప్రారంభిస్తున్నారు. 'కరోనా' రోగ క్రిములు విదేశాలనుంచి వ్యాపిస్తున్నాయి. ఇది తాత్కాలికం. దురాచార రోగక్రిములు ఐరోపానుంచి, అమెరికానుంచి దశాబ్దుల తరబడి వ్యాపించాయి. సూర్యోదయం కంటే ముందు నిద్ర లేచి భూమికి నమస్కరించడం మానవ జీవనవ్యవస్థను ప్రకృతితోను సృష్టిగత 'స్వస్థత'తోను నిరంతరం అనుసంధానం చేస్తున్న అనాది భారతీయత!

# లాక్‌డౌన్ పట్ల నిర్లక్ష్యం తగదు

హైదరాబాద్, మార్చి 23:లాక్‌డౌన్ ఆదివారం విజయవంతం అయ్యింది. ఆదివారం కావడంతో ఒక్క రోజే కాదా అనుకుని అంతా ఇళ్లలోనే కూర్చుండి పోయారు. ఎవరు కూడా బయటకు రాలేదు. దీంతో ఎక్కడా జనసంచారం కానరాలేదు.

సాయంత్రంల 5గంటలకు చప్పట్లతో జాతి ఐక్యతను చాటారు. ఇది ఎంతో ఆత్మస్థయిర్యాన్ని ఇచ్చింది. అలాగే వ్యాధి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ న ఎలాఖరు వరకు లాక్‌డౌన్ పొడిగించారు. కానీ మరుసటి రోజుకే మళ్లీ సీన్ మారిపోయింది. ప్రజలు యధావిధిగా తమ పనుల్లో చేరిపోతున్నారు. కార్లు, టూవీలర్లు తీసుకుని బయటపడ్డారు. ఇలా చేయడం ఎంత డేంజరో కనిపెట్టడం లేదు. చివరకు ప్రధాని మోడీ కూడా లాక్‌డౌన్ సీరియస్‌గా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నిజానికి లాక్‌డైన్ వల్ల ప్రజల మధ్య బంధాలు దూరం÷- చేయడం ప్రధాన లక్ష్యం. ఒకరినొకరు తాకుండా ఉండడం, గాలి ద్వారా సోకకుండా చూసుకోవడం కోసం ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకుంది. ఈ నెలాఖరు వరకు లాక్ డౌన్ ప్రకటించారు. ఈ నేపథ్యం లో బయట తిరగడం వల్ల కలిగే అనర్థాలు, వైరస్ వ్యాప్తిపై ప్రజలు గుర్తించాలి. చైనాలో గత డిసెంబర్ చివరిలో ఉనికి చాటుకుని రెండు నెలలపాటు ఆ దేశాన్ని గడగడలాడించి, చాపకింద నీరులా ఒక్కో దేశానికీ విస్తరించిన కరోనా వైరస్‌ను విశ్వవ్యాప్త మహమ్మారిగా పరిగణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన నేపథ్యంలో భారత ప్రధాని మోడీ తొలిసారిగా జనతా కర్ఫ్యూ విధించారు. దానికి కొనసాగింపుగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ నెలాఖరు వరకు లాక్‌డౌన్ ప్రకటించాయి. ఇది ప్రజలను రక్షించేందుకు చేస్తున్న తొలి ప్రయత్నం. ఒక్కసారి వ్యాధి విజృంభిస్తే మనం చేయగలిగిందేమీ లేదు. అన్నిటినీ తట్టుకుని నిలకడగా ఖండాంతరాలకు విస్తరిస్తూపోయే వ్యాధి మహమ్మారిలా మనలను చుట్టుకోక ముందే జాగ్రత్త పడడం మన విధి. పకడ్బందీ చర్యలు అవసరని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. ఈ హెచ్చరికలను బే ఖాతరు చేసిన ఇటలీ, ఇరాన్‌లు భారీ మూల్యాన్ని చెల్లించుకుంటున్నాయి. చాలా దేశాలు ఈ వైరస్ వ్యాప్తిని అరికట్టే విషయంలో నిర్లిప్తంగా వుండటాన్ని గుర్తించాక సంస్థ ఈ ప్రకటన చేసింది. భిన్న భౌగోళిక ప్రాంతాలకు వ్యాపిస్తున్నదని ఇప్పటికే గుర్తించారు. ఇప్పుడిప్పుడే అది కట్టడి అవుతున్న సూచనలు కనిపిస్తున్న తరుణంలో లాక్‌డౌన్ ద్వారా మొత్తంగా దీనిని అరికట్టాలని భారత ప్రభుత్వం పూనుకుంది. వ్యాధిని తీవ్రంగా పరిగణించి చర్యలకు ఉపక్రమిస్తే అదుపు చేయడం కష్టంకాదని చైనా అనుభవాలు నిరూపిస్తున్నాయి. ఈ వ్యాధితో సతమతమవుతున్న దేశాలు, అవి తీసుకుంటున్న చర్యలు గమనిస్తే చాలా గుణపాఠాలు నేర్చు కోవచ్చు. మొదట్లో కాస్తంత నిర్లిప్త ధోరణిని ప్రదర్శించినా, ఒకసారి మేల్కొన్నాక బహుముఖ యుద్ధం ప్రకటించిన చైనా దాదాపు రెండునెలలు గడిచాక దాని వ్యాప్తిని చాలా పరిమితం చేయగలిగింది. వైరస్ వ్యాప్తిని అరికట్టడంలో ఇటలీ నెమ్మదిగా అడుగులేసినందుకు చేతులు కాల్ఉకుంది. అందుకే భారత్‌లో ఇప్పుడైతే అత్యవసరమనుకున్న పనుల కోసం తప్ప ఎవరూ ఇళ్లూ వాకిళ్లూ దాటొద్దని కట్టడి విధిస్తోంది. రెస్టరెంట్లు, కెఫేలు, దుకాణాలు మూసేయమని ఆదేవాలు జారీ చేసింది. దాదాపు బయటపడుతున్న కేసులన్నీ వ్యాధి వ్యాప్తి ఎక్కువగా వున్న ప్రాంతాలనుంచి బయటకు వెళ్తున్నవారి వల్లనేనని రుజువైంది. కనుక వేరే దేశాలవారిని రానీయకుండా ఆంక్షలు విధించడం మొదలైంది. సభలూ, సమావేశాలు జరపొద్దని సూచించడం, పాఠశాలలు, కళా శాలలు, సినిమా థియేటర్లు ఈ నెలాఖరు వరకూ మూసివేస్తున్నట్టు చెప్పడం ముందు జాగ్రత్త చర్యల్లో భాగమే. దేశంలో బయటపడిన కేసుల్లో అన్ని కూడా మన దేశానికొచ్చిన విదేశీ పౌరులవి కావడం, ఇక్కడ వ్యాధి లక్షణాలు బయట పడ్డవారు కూడా వ్యాధి తీవ్రత ఉన్న దేశాలనుంచి రావడం చూస్తే దీని అవసరమేమిటో తెలుస్తుంది. న్యూయార్క్‌లో వ్యాధి విస్తరణ వేగంగా వున్నదని గుర్తించాక అమెరికా సైతం ఈ మాదిరి చర్యలే ప్రకటించింది. యూరప్ దేశాల నుంచి రాకపోకల కారణంగానే న్యూయార్క్‌లో అధికంగా వైరస్ వ్యాపిస్తోందని గమనించడంతో యూరప్‌నుంచి వచ్చేవారిపై ఆంక్షలు విధించింది. ఈ ప్రమాదాలను గుర్తించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించడానికి తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడం మొదలయ్యింది. రోగగ్రస్తులుగా అనుమానం వచ్చిన వారిని పరీక్షించేందుకు క్వారెంటన్ బెడ్స్ ఏర్పాట్లు చేశారు. అదే సమయంలో అనవసర భయాందోళనలకు తావులేకుండా చర్యలు తీసుకుంటు న్నారు. లాక్‌డౌన్ ద్వారా ప్రజలను బయటకు రాకుండా చేస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు. కేవలం అసవరమైన సరుకును మాత్రమే కొనేందుకు బయటకు రావడంలో అభ్యంతరం లేదు. అలాగే బయట వ్యాపార లావాదేవీలు కూడా నిలిచి పోయాయి. అలాంటప్పుడు అందరూ ఇళ్లకే పరిమితం అయితే మంచిది. అలా చే÷-తేనే మనం ప్రాణాలతో బుతకుతాం. చనిపోవడం అంటూ మొదలయితే దాని తీవ్రత కూడా విపరీతంగా ఉంటుందని వైద్ఉలు హెచ్చరిస్తున్నారు. బస్సులు, రైల్కులు, విమానాలు నిలిపివేయడం కూడా ప్రజా రవాణాపై ఆంక్షల కోసమే తప్ప మరోటికాదు. ప్రజలు ఈసమయంలో సంయమనం పాటించాలి. సర్కార్ సూచలన మేరకు నడుచుకోవాలి. ఎక్కడపడితే అక్కడికి వెళ్లి రావద్దు. ప్రజలు ఎంతగా బయట తిరిగితే వైరస్ వ్యాప్తి అంతగా తీవ్రం అవుతుందని గుర్తించ మసుకోవడం మంచిది.

# చైతనాలో కఠినంగా నిబంధనలు అమలు

## కొత్త కేసులు నమోదు కాకుండా చర్యలు
## ఇప్పుడిప్పుడే తెరుచుకుంటున్న కర్మాగారాలు

న్యూఢిల్లీ,మార్చి23(ఆర్ఎన్ఎ): కరోనాపై పోరాటంలో చైనా విజయం దిశగా దూసుకుని పోతోంది. కొత్తగా కేసులు నమోదు కాకుండా చూసుకుంటోంది. సాధించింది. కొత్తగా వైరస్ బారినపడ్డ స్థానికుల సంఖ్య గణనీయంగా తగ్గినట్టు గత మూడు రోజులుగా వెల్లడించిన నివేదికల్లో చైనా తెలిపింది. చైనా అత్యంత కఠినమైన నిర్ణయాలతో ప్రజల కదలికలను కట్టడి చేస్తూ హుబై ప్రావిన్స్‌లో ఆర్థిక కార్యకలాపాలన్నింటికి చెక్ పెట్టి చైనా పాలకులు ఈ విజయం సాధించారు. ఉదాహరణకు, సామాజిక భద్రతా ఫీజులను, వినిమయ ఫీజులను రద్దు చేయడం, ఫిన్‌టెక్ సంస్థల ద్వారా వారికి రుణాలు అందించడం వంటి చర్యలు చైనా ప్రభుత్వం తీసుకుంది. కమ్యూనిస్ట్ దేశం కావడంతో కఠిన నిర్ణయాలు తీసుకోవడమే గాకుండా కచ్చింతగా అమలు చేయగలిగారు. చైనాలో కరోనా చికిత్సలు అందించిన ఆసుపత్రులను సైతం మూసివేశారు. ఈ నెల 10న వూహాన్‌లో స్వయంగా పర్యటించిన అధ్యక్షుడు జిన్ పింగ్, వైరస్‌ను తాము జయించినట్టేనని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆపై హుబేయ్, వూహాన్ ప్రాంతాల్లో ఆంక్షల సడలింపు ప్రారంభం అయింది. సరిహద్దులను తిరిగి తెరిచి రాకపోకలకు అనుమతించారు. దాదాపు మూడున్నర నెలల క్రితం వుహాన్‌లో తొలి కరోనా పాజిటివ్ కేసు వెలుగులోకి వచ్చిన తరువాత గత మూడు రోజులుగా వుహాన్‌లో ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారికంగా ప్రకటించే స్థితికి చేరుకుంది. శనివారం కొత్తగా 46 కేసులు నమోదయినట్టు చైనా జాతీయ ఆరోగ్య కమిషన్ వెల్లడించింది. గడచిన నాలుగు రోజులతో పోల్చితే కేసులు సంఖ్య పెరిగినా, బాధితుల్లో విదేశాల నుంచి వచ్చినవారే అధికంగా ఉన్నట్టు తెలిపింది. శుక్రవారం నాటికి 41 కేసులు నమోదు కాగా, వీరంతా విదేశాల నుంచి వచ్చిన చైనా పౌరులేనని గుర్తించారు. వుహాన్‌లో ఎటువంటి కొత్త కేసులు నమోదు కాలేదని.. ఇప్పటికే పాజిటివ్ ఉన్న వారిలో కూడా కొంత మంది కోలుకొని ఇళ్లకు వెళ్తున్నారని నేషనల్ హెల్త్ మిషన్ ప్రకటించింది. ఇదే సమయంలో చైనాలో కరోనా వైరస్ కారణంగా మరణించిన మృతుల సంఖ్య 3,270కు చేరిందని కమిషన్ పేర్కొంది. మొత్తం 81 వేల మందికి పైగా ఇన్ఫెక్షన్ సోకగా, 72,703 మంది డిశ్చార్జి కాగా.. ప్రస్తుతం 6,013 మందికి చికిత్స కొనసాగుతోందని పేర్కొంది. ప్రావిన్స్ పరిధిలోని లోరిస్క్ ప్రాంతంలో ఉద్యోగాలు చేసుకునేందుకు, పనులకు వెళ్లేందుకు, ప్రజలు బయట తిరిగేందుకూ అనుమతించారు. ఇదే సమయంలో చైనాను మరో భయం కూడా వెన్నాడుతోంది. రెండో సారి కరోనా వ్యాపించే అవకాశాలు కూడా ఉండటమే ఇందుకు కారణం. చైనాకు సరాసరిన రోజుకు 20 వేల మంది వివిధ దేశాల నుంచి వస్తుంటారు. ఇదే చైనా పాలకులకు ఆందోళన కలిగిస్తోంది. బీజింగ్ సహా అన్ని విమానాశ్రయాలకు వస్తున్న అంతర్జాతీయ ప్రయాణికులంతా తప్పనిసరిగా 14 రోజుల క్వారంటైన్ కేంద్రాల్లో ఉండాలన్న ఆదేశాలు జారీ చేసి, అందుకోసం కొన్ని హోటల్స్‌ను క్వారంటైన్ కేంద్రాలుగా మార్చింది. ఇచైనా తరువాత ఇటలీ, ఇరాన్ దేశాలపై పెను ప్రభావాన్ని చూపింది. చైనా గట్టున పడిపోగా, మిగతా దేశాలు ఆ స్థాయిలో ఆంక్షలను అమలు చేయలేకపోతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా కఠిన చర్యలు తీసుకోవడం వల్లనే ఇది సాధ్యమయ్యిందని అంటున్నారు.

తెరుచుకుంటున్న కర్మాగారాలు

కరోనా వైరస్ బారి నుంచి కోలుకుంటున్న చైనా దేశంలోని వూహాన్ నగరంలో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. హుబే ప్రావిన్సులోని వూహాన్ నగరంతోపాటు ఆయా ప్రాంతాల్లో ఏడు కార్ల తయారీ, వాహనాల విడి భాగాల తయారీ కర్మాగారాలున్నాయి. కరోనా వైరస్ బారి నుంచి వూహాన్ నగరం కోలుకుంటుండటంతో డాంగ్ఫెంగ్ హోండా ఆటో సోమవారం వెయ్యిమంది కార్మికులను కర్మాగారానికి తీసుకువచ్చింది. కరోనా వైరస్ ఉద్భవించిన తర్వాత వూహాన్ నగరంలోని ఆటోమోటివ్ పరిశ్రమలను చైనా ప్రభుత్వం మూసివేసింది. కరోనా ప్రభావం వల్ల దెబ్బతిన్న కార్ల పరిశ్రమలను తిరిగి తెరుస్తున్నారు. వూహాన్ నగరంలోని డాంగ్ఫెంగ్ హోండా ఆటో కంపెనీలో పనిచేసేందుకు వెయ్యిమంది కార్మికులు తిరిగి హాంకౌ రైల్వేస్టేషనుకు రావడంతో వారిని 30 బస్సుల్లో వూహాన్ డెవలప్‌మెంట్ జోన్‌కు తరలించినట్లు చైనా ప్రభుత్వ గ్లోబల్ టైమ్స్ వెల్లడించింది. వూహాన్ నగరంలో 500 ఆటోమోటివ్ కాంపోనెంట్ కంపెనీలు ఉండటంతో వీటిల్లో తిరిగి ఉత్పత్తి త్వరలో ప్రారంభిస్తామని చైనా అధికారులు చెప్పారు. కార్ల తయారీ కర్మాగారాల్లో ఉత్పత్తి ప్రారంభించేందుకు అనుమతించినట్లు చైనా వర్గాలు వెల్లడించాయి.




కూరగాయల మార్కెట్లో ప్రజలు గుమికూడకుండా చూస్తున్న పోలీసులు

# లాక్‌డౌన్ పట్ల సీరియస్‌నెస్ రావాలి

## విచ్చలవిడిగా తిరిగితే తట్టుకోలేం

## మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్

ఇస్లామాబాద్,మార్చి23(ఆర్ఎన్ఎ): ప్రజలంతా జాగ్రత్తలు తీసుకోకుండా సమావేశమై, గుంపులుగా జనసమూహంలోకి తిరిగితే కరోనా వైరస్‌ను నియంత్రించలేమని పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ అన్నారు. ప్రజలు వైరస్ తీవ్రతను సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. కరోనా నియంత్రణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై అసహనం వ్యక్తం చేశారు. వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రజలంతా సహకరించాలని తన యూట్యూబ్ ఛానల్ లో కోరారు. అధికారుల సూచనలను,ఆదేశాలను పాటించి కరోనాను నియంత్రించాలన్నారు. కరోనా దెబ్బకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని..ప్రపంచమంతా లాక్ డౌన్ దిశగా వెళుతుందన్నారు. లాక్ డౌన్ ప్రాంతాల్లో చాలా మంది వస్తువులను నిల్వ చేస్తున్నారని సీరియస్ అయ్యారు. బయట దుకాణాలను మూసివేశారు. ఇలాంటి సమయంలో ప్రతి రోజూ కూలీ పని చేసుకునే వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మూడు నెలల తర్వాత మీరు బతికుంటారని నమ్మకమేంటి? అందరు యూనిటీగా ఉండాలన్నారు..ఒక్కసారి సామాన్యుల గురించి కూడా ఆలోచించాలన్నారు. డబ్బున్నవాళ్లు ఎలాగైనా జీవిస్తారు..కానీ పేదవాడు తన కుటుంబాన్ని ఎలా పోషించుకుంటున్నారు. హిందూ,ముస్లిం కాదు ప్రజలు ఒకరికొకరు సహాయం చేసుకోవాలన్నారు. వస్తువులను నిల్వ చేయడం ఆపాలన్నారు. ఇది ఒకరినొకరు సహాయపడే సమయమన్నారు. పాకిస్తాన్ లో ఇప్పటి వరకు 799 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా ఏడుగురు చనిపోయారు. దీనిని ఉపేక్షిస్తే మరింత తీవ్ర ఉంటుందని అన్నారు. దీనిపై కలసికట్టుగా పోరాడాలని అన్నారు.


# మాస్క్ వేసుకున్నంత మాత్రాన వైరస్‌ను అడ్డుకోలేం

## వైద్యుల హెచ్చరికలు

హైదరాబాద్,మార్చి23(ఆర్ఎన్ఎ): శాస్త్రీయ పద్ధతిలో మాస్క్ వేసుకుంటే దాని వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువని వైద్యులు అంటున్నారు. కరోనా వైరస్‌ను నివారించాలంటే మామూలు మాస్కులు కాదని, ఎన్-95 మాస్కులు ధరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోందని అన్నారు. కరోనాపై ప్రపంచ ఆరోగ్య సంస్థ నియమావళిని పాటిస్తూ, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తమ వరకూ రాదు అని ఎవరూ అనుకోకూడదు. వడదు మునిగేంత వరకూ చూస్తూ ఊరుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

కరోనా వైరస్‌ను నివారించేందుకు పలువురు మాస్కులు ధరిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలా? అసలు మాస్క్ ఎంత వరకు సేఫ్ అనే అంశాలపై ఊపిరితిత్తుల నిపుణులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. వైద్యులు, కరోనా లక్షణాలున్న వారికి సేవలు అందించేవారు, తుమ్ములు, దగ్గులు ఉన్న వారు మాత్రమే మాస్కులు ధరించాలి. మాస్క్ ధరించేందుకు శాస్త్రీయ విధానం ఉందన్నారు. మాస్క్ సరిగా ధరించకపోతే లాభం కంటే నష్టమే అధికం అన్నారు. వైరస్ వ్యాపిస్తున్న తరుణంలో కూడా ప్రతి ఒక్కరూ మాస్క్ వేసుకోకూడదన్నారు. మాస్క్ లోపలి భాగం లోపలే చేతులతో తాకినా, మాస్క్ వేసుకున్నా కదా అని చేతులు శుభ్రంగా కడుక్కోకపోయినా నష్టపోతారని వస్తుందని ఆయన హెచ్చరించారు. మాస్క్ వేసుకున్నాక తరచూ దాన్ని తాకకూడదన్నారు. మాస్క్ వేసుకోవడం వల్ల కొంత అసౌకర్యం ఉంటుంది. దాంతో చాలామంది దాన్ని తరచూ అటు ఇటూ జరుపుతూ ఉంటారు. ఆ సమయంలో మన గోళ్లు నుంచి ఇన్ఫెక్షన్ ముక్కుల ద్వారా నేరుగా ఊపిరితిత్తులకు చేరితే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. అలాగే అవసరం లేకున్నా మాస్క్ వేసుకోవడం కూడా మంచిది కాదన్నారు.

# 2 నెలలు ఫ్రీగా సినిమాలు చూడొచ్చు..!




ముంబై, మార్చి 23: కరోనా వైరస్(కోవిడ్-19) విజృంభిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు లాక్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. విద్యాసంస్థలు, హోటళ్లు, సినిమా థియేటర్లు మూసివేయడంతో ప్రజలందరూ ఇళ్లకే పరిమితమయ్యారు. కొన్ని అత్యవసర, నిత్యావసర సేవలు మాత్రమే కొనసాగుతున్నాయి. ఇంట్లో ఉన్న పౌరులందరూ టీవీలు చూస్తూ సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేస్తున్నారు. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జీ5 లాంటి ఓటీటీ యాప్స్ సబ్‌స్క్రిప్షన్ ఉన్న వినియోగదారులు ఇప్పటికే అందులో ఉన్న సినిమాలు, షోలు, వెబ్‌సిరీస్‌లను చూస్తున్నారు. ఐతే కరోనా నేపథ్యంలో ప్రముఖ నిర్మాణ సంస్థ, ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈరోస్ నౌ ఆ దేశ ప్రజలకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. రాబోయే రెండు నెలలు వినియోగదారులు తమ ప్లాట్‌ఫామ్‌లో నచ్చిన కంటెంట్‌ను ఉచితంగా వీక్షించొచ్చని తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈరోస్ నౌ ను వాడుతున్న వారిసంఖ్య గణనీయంగా పెరిగిందని సంస్థ సీఈవో అలీ హుస్సేన్ తెలిపారు. ప్రజలంతా సామాజిక దూరం పాటించడం, ఐయిటి ప్రపంచంతో సంబంధంలేకుండా గడుపుతుండటంతో 2 నెలల పాటు ఉచితంగా ఈరోస్ నౌ సబ్‌స్క్రిప్షన్ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. 31 మార్చి 2020 లోగా సబ్‌స్క్రైబ్ చేసుకున్నవాళ్లకే ఈ ఆఫర్ వర్తిస్తుందన్నారు.

# క్రికెట్ బాలు తగిలి బాలుడు మృతి

కడప,మార్చి23(ఆర్ఎన్ఎ): కడప జిల్లాలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. స్నేహితులతో కలిసి ఆడుకోవాలన్న సరదా ఓ బాలుడి ప్రాణం తీసింది. క్రికెట్ ఆడుతుండగా బంతి మర్మాంగాలపై తగలడంతో ఎస్సీ భరత్ కుమార్ రెడ్డి అనే బాలుడు స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. కడప జిల్లా బద్వేల్‌లో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది.

పోలీసుల కథనం ప్రకారం.. కడప జిల్లా బద్వేల్ కు చెందిన భరత్ కుమార్ రెడ్డి అనే 13 ఏండ్ల బాలుడు ఆదివారం స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడేందుకు వెళ్లాడు. ఆటలో భాగంగా స్నేహితుడు విసిరిన బంతి భరత్ మర్మాంగాలపై తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలాడు. దీంతో కుటుంబ సభ్యులు బాలుడిని ఆసుపత్రులలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం కోసం ఆత్మకూరులోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# నేటి నుంచి టి-సాట్ ప్రత్యేక పాఠ్యాంశాలు



హైదరాబాద్, మార్చి 23 : ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్ విద్యార్థుల కోసం ప్రతి యేటా ప్రసారం చేస్తున్న అవగాహన పాఠ్యాంశాల్లో భాగంగానే ఈ యేడాది 2020 సంబంధించి టి-సాట్ నెట్వర్క్ ఛానళ్లు ప్రత్యేక పాఠ్యాంశాలను ప్రసారం చేస్తోంది. మార్చి 24వ తేదీ నుండి మే మూడవ తేదీ వరకు 43 రోజులు 500 ఏపిసోడ్స్ విద్యార్థులకు ప్రసారాలు అందుబాటులోకి రానున్నాయి.

ఎంసెట్, నీట్, ఐఐటీ మేయిన్స్ విద్యార్థుల కోసం టి-సాట్ నెట్వర్క్ ఛానళ్లు ప్రసారం చేస్తున్న అవగాహన పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను సీఈవో ఆర్.శైలేష్ రెడ్డి సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రటనలో వివరించారు.

మే నాల్గవ తేదీ 2020న జరిగే తెలంగాణ ఎంసెట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఈ యేడాది సుమారు 500 గంటలు, 43 రోజుల పాటు ప్రత్యేక పాఠ్యాంశాలను ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు. ఆరు సబ్జెక్టులు మ్యాథ్స్-1&2, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ మరియు జువాలజీ సబ్జెక్ట్ లకు సంబంధించి అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధింపబడిన పాఠ్యాంశాలు ప్రసారమౌతాయన్నారు.

మార్చి 24వ తేదీ నుండి ప్రారంభమయ్యే అవగాహన పాఠ్యాంశాలు ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు 'నిపుణ' ఛానల్ లో, ఉదయం ఆరు గంటల నుండి 10 గంటల వరకు, సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు విద్య ఛానల్ లో ప్రసారమౌతాయని సీఈవో తెలిపారు.

విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల మనస్సును చూరగొన్న టి-సాట్ నెట్వర్క్ ఛానళ్లు ప్రతియేటా ఇటువంటి ప్రసారాలు చేస్తూనే ఉందని, ఈ యేడాది చేసే ప్రసారాలనూ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని సీఈవో కోరారు.

ప్రసారాల సమయంలో అందుబాటులో లేని విద్యార్థులు టి-సాట్ యాప్, యూట్యూబ్ తో పాటు సోషల్ మీడియాను విద్యార్థుల తల్లిదండ్రులూ తమ పిల్లలకు మంచి విజ్ఞానాన్ని అందించేందుకు టి-సాట్ నెట్వర్క్ ను అనుసరించే విధంగా

# సుప్రీంలో వైకాపా సర్కార్‌కు ఎదురుదెబ్బ

## పంఆయితీలకు రంగులపై హైకోర్టు తీర్పుకు సమర్థన

## ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్ కొట్టివేత

న్యూఢిల్లీ,మార్చి23(ఆర్ఎన్ఎ): సుప్రీంకోర్టులో వైకాపా సర్కారుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. పంచాయతీ కార్యాలయాలకు వైసీపీ రంగులు వేయడంపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. సత్వరమే రంగులు తొలగించాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కాగా.. ప్రభుత్వ కార్యాలయాలకు వైసీపీ రంగులు వేయడంపై హైకోర్టులో జరిగిన విచారణలో భాగంగా.. గ్రామ సచివాలయ భవనాలకు రాజకీయ పార్టీల రంగులు తొలగించాలని ఆదేశించింది. పంచాయతీ భవనాలు, ప్రభుత్వ భవనాలకు సీఎస్ నిర్ణయం ప్రకారం పది రోజుల్లో మళ్లీ రంగులు వేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

పంచాయతీ భవనాలకు వైసీపీ జెండా రంగులు వేయడంపై సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్ పై ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఘాటైన వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో ఏ.పి . ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయ మూర్తి నేతృత్వంలోని ధర్మాసనం... కేంద్ర ప్రభుత్వ భవనాలకు కాషాయ రంగు వేస్తే ఒప్పుకుంటారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు ఆదేశాలను సమర్థిస్తూ పిటిషన్‌ను కొట్టివేసి సుప్రీంకోర్టు స్థానిక సంస్థల ఎన్నికల వేళ జగన్ సర్కారుకు ఏపీ హైకోర్టు ఈ నెల 10 వ తేదీన షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. గవర్నమెంట్ ఆఫీసులకు వైసీపీ రంగులు వేయడంపై కీలక తీర్పు వెలువరించింది. వెంటనే పంచాయతీ భవనాలకు రాజకీయ పార్టీల రంగులు తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. నేటి నుంచి పది రోజుల్లోగా మళ్లీ రంగులు వేయాలని స్పష్టం చేసింది. హైకోర్టు ఆదేశాలు అమలు చేసినట్లు ఆధారాలతో సహా నివేదిక రూపంలో సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. గుంటూరు జిల్లా పల్లపాడుకు చెందిన ముప్పా వెంకటేశ్వరరావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు.. వైసీపీ జెండా రంగు తరహా రంగులు వేయాలని పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ జారీ చేసిన మెమోను రద్దు చేసింది. హై కోర్టు తీర్పుపై సుప్రీం కోర్టును ఆశ్రయించిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి అక్కడ కూడా చుక్కెదురైంది.

# ప్రభుత్వ నిర్ణయానికి ప్రజలు సహకరించాలి: ఖమ్మం కలెక్టర్

ఖమ్మం, మార్చి 23: దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న కరోనా వైరస్‌ను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లాక్‌డౌన్‌కు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. మన ఆరోగ్యం కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ప్రస్తుతం కొంత ఇబ్బంది అనిపించినా.. కరోనా వ్యాప్తి నిరోధానికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. అత్యవసరమైతే గానీ బయటకు రాకూడదని తెలిపారు. రాష్ట్రంలో ప్రమాద పరిస్థితులు ఏమి లేవని, ముందస్తు చర్యగా మెడికల్ షాపులు, ఆస్పత్రులు, బ్యాంకులు, విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కిరాణషాపులు, కూరగాయల మార్కెట్, మాంసాహార దుకాణాలు కూడా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు.

ఏదైనా సమస్య వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1077 అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. యువత నిబంధనలు అతిక్రమించి రోడ్లపైకి వస్తే, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు 12 కిలోల బియ్యంతో పాటు 1500 రూపాయల నగదును ఉచితంగా అందించనున్నది. ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు తమ సొంత బాధ్యతగా స్వీకరించి, స్వీయనిర్బంధం పాటించాలన్నారు. సామాజిక దూరం పాటించాలనీ, జనం సమూహాలుగా ఏర్పడకూడదని వారు ప్రజలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

